# సుట్టకుదురు మీది మొగులు

పఱ్రెలు వాశిన భూమి మీద

పెంకులు కాలిపడి ఒగ్గు కథలై ఏడుస్తున్నాయి

అడవులు ఆవిరులై చిందులు

కదుతూ... పదుతూ...

నేను ఆకశమీ్మద బొమ్మ బోర్లాపడి

భూమిని తంతున్నాను

మన్ను లేని భూమిని

సల్ఫ్యూరిక్ నుసి ముగ్గుల్లో

మా ఊరిని కుదుతున్నాను

మహేశరుడా

లేక పరాత్పరుడా

చీకటి దుమ్ములో కొట్టుకుపోయే

లేని పరామాత్ముడా —

వొరేయ్ నా తండ్రిని కన్న తల్లీ

నాకెందుకింత భయాన్నిచ్చావు

కూల్చివేస్తారనే భయం

బూడిదనై కాలి

సుడిగుండాన్నై విప్పార్చుకుని

రక్తంతో తడిసిన జొన్నకంకినై

కనిపించి అనిపించి

భయమే అన్నిటా వినబడి

తాగేస్తున్నది

తానమాడించే గజ్జె తగలబడిపోతున్నది

పహాడీ షరీఫా...

ఉప్పుపాతరరా కల

పనిముట్టేదే పీనుగయ్యింది

పిలుపుల్లేవు మలుపుల్లేవు

కుందెన మీద రోకటి పోటు

ఊపిరి...

ఉట్టితాడు తెగిన చప్పుడు

దుఃఖం

పాడీ పాడీ ఏడుపు వినబడదు

ఎవరో మోస చేశారనే శోకం

భాషంతా వొలుచుకుపోయింది

నన్ను గానమాడించే మొగులునీ

అది చెమర్చే పంటకాలాన్నీ

బోధిసత్వుడా...

ప్రసిద్ధి భయంతో నిద్ర లేదు

ప్రవాసగాన్ని

బాలసంతోన్ని

సిద్ధార్థ

(‘బొమ్మలబాయి’ – 30.10.1998)